**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది:26.04.2026** **సమయం:19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. దేశంలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమం కేవలం ప్రభుత్వ నిర్వహించే ప్రక్రియ కాదని, ఇందులో దేశ ప్రజలందరూ మమేకం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుండి ఐదు రోజుల పాటు హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటిస్తారు.
3. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండవది, చివరి దశ ప్రచారం రేపటితో ముగియనుండటంతో, ఓటర్లను ఆకట్టుకునేందుకు అగ్రనేతలు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా, చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కు - చెన్నై సూపర్ కింగ్స్ 159 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది.

...........................................................

## EVE. PM-MANN KI BAAT

దేశంలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమం కేవలం ప్రభుత్వ నిర్వహించే ప్రక్రియ కాదని, ఇందులో దేశ ప్రజలందరూ మమేకం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి తన మనసులోని మాటలను దేశ ప్రజలతో పంచుకొనే మన్ కీ బాత్ 133వ సంచిక లో ఈ రోజు ఆకాశవాణి ద్వారా ప్రసంగించారు. ప్రపంచంలోనే అతి పెద్ద జనగణన గా దీనికి ఎంతో ప్రత్యేకత ఉందని పూర్తిగా డిజిటల్ మాధ్యమం ద్వారా నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఆయన

అన్నారు. ఇందులో ప్రజలు ఇచ్చే సమాచారం ఎంతో కీలకమని, వారు అందించే సమాచారం పూర్తిగా సురక్షితంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

**బైట్ 1.........**

రైతుల నుండి ఆధునిక ఆవిష్కర్తల వరకు ప్రతి ఒక్కరికీ భారతదేశ పౌర అణు కార్యక్రమం ఎంతో సహాయపడిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. తమిళనాడులోని కల్పక్కంలో ఉన్న ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడం భారతదేశ అణుశక్తి ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయి అని, అంతేకాకుండా ఈ అణు రియాక్టర్ రూపకల్పన పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో జరగడం విశేషం అని ప్రధాని అన్నారు.

**బైట్ – పీఎం ఎంకెబి అణు రియాక్టర్**

భారతదేశ పురోగతిలో పవన విద్యుత్ శక్తి పోషిస్తున్న పెరుగుతున్న పాత్ర గురించి మోదీ మాట్లాడారు ఈ రంగంలో దేశం ఇటీవల ఒక ప్రధాన మైలురాయిని చేరుకుందని పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లోని అభివృద్ధిని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఒకప్పుడు భారంగా భావించిన వెదురు ఇప్పుడు ఉపాధికి, వ్యాపారానికి, ఆవిష్కరణలకు చోదక శక్తిగా మారిందని ప్రధాని అన్నారు. బ్రెజిల్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీలో రెండు భారతీయ చీజ్ బ్రాండ్‌లు ప్రతిష్టాత్మక అవార్డులను గెలుచుకోవడం పట్ల ప్రధానమంత్రి మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశంలోని డెయిరీ రంగంలో వస్తున్న మార్పుకు భారతీయ ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రపంచ గుర్తింపునకు సంకేతమని అన్నారు.

**బైట్ - పీఎం ఎంకెబి పవనశక్తి**

మే నెల బుద్ధ పూర్ణిమ వంటి పవిత్రమైన వేడుకతో ప్రారంభమవుతుందని అంటూ ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధుని బోధనలు నేటికీ ఎంతో సందర్భోచితంగా ఉన్నాయని మోదీ గుర్తుచేశారు.

**బైట్ బుద్ధ పూర్ణిమ ........**

వచ్చే నెల 9వ తేదీన దేశం గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని జరుపుకుంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అంతేకాకుండా, మే నెల 1857 నాటి మొదటి స్వాతంత్ర్య సంగ్రామాన్ని కూడా

గుర్తు చేస్తుందని ప్రధాని అన్నారు. ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని రగిలించిన స్వాతంత్ర్య సమరయోధులందరికీ ఆయన వందనం చేశారు.

........NSD

**PREZ-HP VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుండి ఐదు రోజుల పాటు హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటిస్తారు. ఈ వేసవి విడిది పర్యటనలో రాష్ట్రపతి, షిమ్లాలో మషోబ్రాలోని 'రాష్ట్రపతి నివాస్'లో బస చేస్తారు. లోక్ భవన్‌లో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ ఇచ్చే విందుకు హాజరవుతారు. అటల్ టన్నెల్‌ను సందర్శిస్తారు. పాలంపూర్‌లోని - చౌదరి సర్వణ్ కుమార్ హిమాచల్ ప్రదేశ్ కృషి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ముర్ము పాల్గొంటారు. అలాగే మషోబ్రాలోని రాష్ట్రపతి నివాస్‌లో 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ పర్యటనలో చివరి రోజైన మే 1 న షిమ్లాలోని ఆర్మీ ట్రైనింగ్ కమాండ్ సెంటర్ ను రాష్ట్రపతి సందర్శిస్తారు.

.........NSD

**VP VISIT-ANDHRA**

భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రేపటి నుండి రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా, ఆయన రేపు విశాఖపట్నంలో జరగనున్న ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాలకు హాజరుకానున్నారు.

.....NSD

**EVE WB-CAMPAIGNING**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండవది, చివరి దశ ప్రచారం రేపటితో ముగియనుండటంతో, ఓటర్లను ఆకట్టుకునేందుకు అగ్రనేతలు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో రెండో దశ పోలింగ్ బుధవారం జరగనుంది.

బిజెపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి - నరేంద్ర మోదీ ఈరోజు ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బంగావ్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. రైతుల సంక్షేమమే తమ పార్టీ ప్రధాన ప్రాధాన్యత అని పేర్కొన్న మోదీ, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జనపనార కనీస మద్దతు ధరను రెట్టింపు చేసిందని, సేకరణను మూడు రెట్లు పెంచిందని తెలిపారు. బెంగాల్‌లోని జనపనార మిల్లులకు డిమాండ్ పెంచేందుకు మద్దతుగా నిలిచేందుకు గోధుమలు, బియ్యం ప్యాకేజింగ్‌కు జనపనారను తప్పనిసరి చేశామని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించామని చెప్పారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ అవలంబిస్తున్న సిండికేట్ వ్యవస్థ మిల్లుల కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తోందని ఆరోపిస్తూ, రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలను కోరారు.

రాష్ట్రంలోని టీఎంసీ ప్రభుత్వ అరాచక పాలనలో మహిళలే ఎక్కువగా ప్రభావితమయ్యారని మోదీ ఆరోపించారు. సందేశ్‌ఖాలీ సంఘటనలను ఉదహరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో గూండాలు మహిళలపై అన్యాయానికి పాల్పడుతున్నారని ప్రధాని విమర్శించారు. ఈ పరిణామాలను బెంగాల్ ప్రజలు మర్చిపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

మరోవైపు, బిజెపి నాయకుడు అమిత్ షా కూడా ముమ్మురంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఆయన ఈరోజు నదియా జిల్లాలోని తెహట్టా, అనులియాలో జరుగుతున్న ర్యాలీలలో ప్రసంగిస్తున్నారు. పార్టీ నాయకుడు జె.పి. నడ్డా తూర్పు బర్ధమాన్‌లోని భటర్, కోల్‌కతాలోని బెహాలా వెస్ట్ లో రోడ్‌షోలు నిర్వహించనున్నారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌పైనే దృష్టి సారించారు, అక్కడ ఆమె వరుస కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మగ్రాహట్ వెస్ట్ లో జరిగే ర్యాలీలో ప్రసంగించనున్నారు ఫాల్టాలో జరిగే పాదయాత్రలో పాల్గొంటారు. రాష్ట్రంలో మొదటి దశ పోలింగ్ ఈ నెల 23వ తేదీన జరిగింది. కేరళ, తమిళనాడు, అస్సాం రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు, పశ్చిమ బెంగాల్‌లోని రెండు దశల పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు మే 4వ తేదీన జరుగుతుంది.

…….NSD

**EVE. IPL-FIRST MATCH-TARGET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా, చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కు - చెన్నై సూపర్ కింగ్స్ 159 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రస్తుతం బ్యాటింగ్ చేపట్టిన గుజరాత్ టైటాన్స్ కడపటి వార్తలు అందేసరికి 16 ఓవర్లలో 2 వికెట్ నష్టానికి 162 పరుగులు చేసింది.

**SWATI EP-II 26.04.2026**

**EVE. PM-MANN KI BAAT**

Prime Minister Narendra Modi today said the ongoing Census exercise is not just a government task but a responsibility of all citizens, and that everyone's participation is vital. Addressing the nation in his 'Mann Ki Baat' programme on Akashvani, Mr Modi said every Indian must be aware of the Census campaign, the world's largest enumeration exercise. He added that Census 2027 will be conducted digitally, with enumerators using a mobile app to record information. He assured that all data provided by citizens will remain secure and confidential, and appealed to people to actively participate in the process.

Lauding the country's nuclear scientists, the Prime Minister said the Fast Breeder Reactor at Kalpakkam achieving criticality is a historic milestone in India's nuclear energy journey. He noted that the reactor has been built entirely with indigenous technology and, apart from generating energy, will also produce new fuel for the future. He said India's scientists are strengthening the civil nuclear programme and contributing significantly to nation-building.

Mr Modi also spoke about the growing role of wind energy in powering India’s progress and noted that the country has recently achieved a major milestone in this sector. Highlighting developments in the Northeast, the Prime Minister said bamboo, once considered a burden, is now driving employment, business and innovation.

Prime Minister Modi expressed pride that two Indian cheese brands have won prestigious awards at an international competition in Brazil, signalling a transformation in the country’s dairy sector and growing global recognition for Indian products.

Mr Modi said the month of May is beginning on a pious note with Buddha Purnima and extended his greetings to the people, noting that the teachings of Lord Buddha remain relevant today.

Prime Minister Modi said the nation will celebrate the birth anniversary of Gurudev Rabindranath Tagore on 9th of next month and paid tributes to him as a multifaceted personality who shaped many institutions. Mr Modi paid tributes to Gurudev Tagore, saying he was a multifaceted personality who shaped many renowned institutions. The Prime Minister said that the month of May also reminds everyone of the First War of Independence of 1857. He saluted all the brave freedom fighters who awakened the spirit of patriotism among the people. <><><>**SUPERVISOR/CB/1800**

**SWATI EP-I 26.04.2026**

**EVE WB-CAMPAIGNING**

Top political leaders are giving a final push to sway voters in West Bengal as the high-voltage campaign for the second and final phase of the Assembly elections concludes tomorrow. Voting in the state for the second phase is scheduled to take place on Wednesday.

Senior BJP leader and Prime Minister Narendra Modi addressed a public meeting at Bangaon in North 24 Parganas district today. Stating that, farmers' welfare is a key priority of the party, Mr Modi said the BJP-led Central government has doubled the Minimum Support Price (MSP) of jute, increased procurement threefold, and made jute packaging mandatory for wheat and rice while banning single-use plastic to boost demand and support jute mills in West Bengal. Alleging that the ruling TMC's syndicate system is hindering mill operations, the Prime Minister asked people to oust the state government for the benefit of farmers. He alleged that women have been the worst affected under the TMC government's jungle rule in the state. Citing incidents in Sandeshkhali, the Prime Minister accused goons of perpetrating injustice against women with the state government's support, and urged the people of Bengal not to forget these events.

Meanwhile, BJP leader Amit Shah is also on the campaign trail, and addressing the rallies at Tehatta, Nadia, and Anulia today. Party leader JP Nadda will hold roadshows in Bhatar, East Burdwan, and Behala West in Kolkata.

Trinamool Congress President and Chief Minister Mamata Banerjee is mostly staying in her own constituency, Bhabanipur, with multiple events lined up. Party general secretary Abhishek Banerjee will address a rally in Magrahat West and join a march in Falta.

The first phase of polling in the state was held on 23rd of this month.

Counting of votes for assembly elections held in the states of Keralam, Tamil Nadu, Assam and two phase voting in West Bengal along with the Union Territory of Puducherry will be held on the 4th of May.

**CB/X/1550**

**SWATI EP-I 26.04.2026**

**PREZ-HP VISIT**

President Droupadi Murmu will be on a five-day visit to Himachal Pradesh from tomorrow for the summer sojourn. During her visit, the President will stay at the Rashtrapati Niwas at Mashobra in Shimla. On Wednesday, the President will attend a banquet hosted by the Governor of

Himachal Pradesh at Lok Bhavan in Shimla. On Thursday, President Murmu will visit the Atal Tunnel. She will also attend the convocation ceremony of Chaudhary Sarwan Kumar Himachal Pradesh Krishi Vishvavidyalaya at Palampur on Friday. On the same day, the President will host an At Home Reception at Rashtrapati Niwas in Mashobra. The President will also visit the Army Training Command in Shimla on the last day of her visit on 1st of next month. **<><><>**

**<><>VISHNU/SAMARTH/1751 HRS**

**SWATI EP-II 26.04.2026**

**EVE. IPL-FIRST MATCH-TARGET**

In IPL cricket, hosts Chennai Super Kings have set a target of 159 runs for Gujarat Titans at the MA Chidambaram Stadium. In reply, Gujarat Titans were _______ for ________ in ______ overs when reports last came in.

Earlier, put in to bat, captain Ruturaj Gaikwad scored an unbeaten 74 to guide Chennai Super Kings to 158 for seven. He faced 60 balls and struck six fours and four sixes. Jamie Overton added a quick 18 off six balls to take the team past the 150-run mark. For Gujarat Titans, Kagiso Rabada picked up three wickets, while Arshad Khan claimed two.

In the second match of the day, hosts Lucknow Super Giants will take on Kolkata Knight Riders this evening. The match will begin at 7:30 pm.

<><><>

**RITU RAJ/NET/1550 Hrs**